(సమగ్ర తెలుగు దినపత్రిక)
# ప్రజావేదిక
PRAJA VEDICA TELUGU DAILY




తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి : 2 సంచిక : 223 (కాంప్లిమెంటరీ కాపీ) ఎడిటర్:వెంకన్న 21-04 - 2025 పేజీలు : 6

Digital Edition



# ధాన్యం కొనుగోళ్లలో జాప్యం..!

- నెల దాటినా కొన్నది 5 లక్షల టన్నులే..
- ఇప్పటికీ సెంటర్లకు పరికరాలే ఇవ్వలే!
- ఇలాగైతే ధాన్యం కొనుగోళ్లు సాగేదెట్లా?
- 2 రోజుల క్రితమే గన్నీ సంచులకు టెండర్లు
- కాంటాలు, వేయింగ్ మిషన్లు, ప్యాడీ క్లీనర్ల
- కొనుగోళ్లకు ఇంకా టెండర్లే పిలువలేదు
- ఆగ్రోస్‌లో గూడుపుఠానితోనే జాప్యం?
- ధాన్యం కొనుగోళ్లపై పట్టింపు లేని ప్రభుత్వం

హైదరాబాద్,
రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించి నెలరోజులైనా ఇప్పటి వరకు కొనుగోలు చేసింది 5.77లక్షల టన్నులే. ఇప్పటికీ కనీసం పరికరాలను కూడా కేంద్రాలకు సరఫరా చేయలేదు. ప్యాడీ క్లీనర్లు, వేయింగ్ మిషన్లు, తేమ మిషన్లు, టార్పాలిన్లు.. ఇలా వేటినీ ఇవ్వలేదు. పాత పరికరాలతోనే కాలం వెళ్లదీస్తున్నారు. వాటినే కొనుగోలు కేంద్రాలకు అందజేస్తున్నారు. గోనె సంచుల కొనుగోళ్ల కోసం పౌర సరఫరాల సంస్థ రెండు రోజుల క్రితం టెంటర్లు పిలవగా, ప్యాడీ క్లీనర్లు, టార్పాలిన్లు, వేయింగ్ మిషన్లు, తేమ మిషన్లు, కాలిపర్స్ సరఫరా కోసం ఇప్పటివరకూ టెండర్లు పిలవలేదు. ఆగ్రోస్, హాకా సంస్థలకు ఆయా పరికరాల సరఫరా బాధ్యతను అప్పగించారు. కానీ, ఇప్పటివరకు ఈ ప్రక్రియ టెండర్ వరకు కూడా వెళ్లలేదు. దీని వెనుక ఆగ్రోస్‌లో ఏదో గూడుపుటాని నడుస్తున్నట్టు తెలిసింది. ఇతర ప్రైవేటు సంస్థలకు టెండర్లు అప్పగించడానికి బదులుగా తానే సొంతంగా సరఫరా చేయాలనే ఆలోచనలో ఆగ్రోస్ ఉన్నట్టు సమాచారం. ఇందుకోసం ఇటీవల సంస్థకు చెందిన ఇద్దరు కీలక అధికారులు గుజరాత్, పంజాబ్ రాష్ట్రాల్లో పర్యటించినట్టు తెలిసింది. అక్కడ

మిగతా 2లో

## సీఎంకు రేవంత్‌కు
# రైతు గోడు పట్టదా?



కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

2లో..



# సుప్రీంపై.. నో కామెంట్స్

### ఎలాంటి వ్యాఖ్యలూ చేయొద్దని నడ్డా ఆదేశాలు

- సుప్రీంకోర్టుపై కొనసాగుతున్న బీజేపీ ఎంపీల మాటల దాడి
- అత్యున్నత న్యాయస్థానంపై నిషికాంత్, దినేశ్ శర్మ విమర్శలు
- అవి వారి వ్యక్తిగత వ్యాఖ్యలు, పార్టీకి సంబంధం లేదన్న నడ్డా

న్యాయ వ్యవస్థను అగౌరవపరచొద్దని పార్టీ ఎంపీలకు పిలుపు

2

## ఆర్టీసీలో త్వరలోనే 3038 ఉద్యోగాలకు నోటిఫికేషన్ !



మంత్రి పొన్నం ప్రభాకర్

2

### 16,347 టీచర్ పోస్టుల భర్తీకి చర్యలు

- టెట్‌లో అర్హులకూ అవకాశమిచ్చిన సర్కారు
- 44 ఏండ్లకు అభ్యర్థుల వయో పరిమితి
- 45 రోజుల్లో నియామక ప్రక్రియ పూర్తి
- మే 15 వరకు ఆన్‌లైన్ దరఖాస్తులు
- మే 30న వెబ్‌సైట్‌లో హాల్‌టికెట్లు
- భాషా నైపుణ్య పరీక్షకు సన్నాహాలు
- టెట్ వెయిటేజీ 20శాతం వర్తింపు
- రోజుకు రెండు సెషన్ల వారీగా పరీక్షలు
- లోటుపాట్లు లేకుండా చర్యలు చేపట్టిన విద్యాశాఖ అధికారులు
- అధికారులతో సమీక్ష చేస్తున్న విద్యాశాఖ మంత్రి నారా లోకేష్

2





## అమరవీరుల స్ఫూర్తితో.. ఆదివాసుల అభివృద్ధి

### ప్రజా ప్రభుత్వం పునరంకితం

- ఇంద్రవెల్లి అమరుల స్థూపం వద్ద నివాళులర్పించిన మంత్రి సీతక్క

2

- కాల్పుల్లో చనిపోయిన వారి కుటుంబాలకు ₹పది లక్షల సాయం
- మృతుల కుటుంబాలను ఆదుకోవాలన్న గిరిజనులు
- అడవి, ఆదివాసుల బంధం విడగొట్టొద్దని వినతి



## నేషనల్ హెరాల్డ్ కేసు
# కాంగ్రెస్‌ను భయపెట్టడానికే ..

బిహార్ బహిరంగ సభలో ఖర్గే

వివరాలు 2 లో..



## తెలంగాణకు దశ, దిశ..
# గులాబీ జెండానే

### బీఆర్ఎస్ ఓటమితో పెద్ద ఎత్తున నష్టపోయిన రాష్ట్రం

- ఓఆర్ఆర్ లోపల ఆ రెండు పార్టీలను జనం నమ్మలేదు
- ఉప ఎన్నికలు వస్తాయి.. మళ్లీ మనోళ్లను గెలిపించుకుందాం
- రేవంత్ రెడ్డికి సీఎం చాన్స్ వచ్చింది.. మంచి పనులు చేయాలి
- ఉద్యమనేత ఆనవాళ్లు తొలగిస్తామనడం అనాగరిక చర్య
- రాహుల్, సోనియాపై ఈడీ కేసులు.. స్పందించని రేవంత్
- బీజేపీ, కాంగ్రెస్ కుమ్మక్కు రాజకీయాలకు ఇదే నిదర్శనం
- తెలంగాణకు మోదీ చేసిందేమిటి?
- ఒక్క ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వలేదని మండిపడ్డ కేటీఆర్
- బీఆర్ఎస్‌లో కాంగ్రెస్ నేతల చేరికలు

2

తెలంగాణకు దశ, దిశ గులాబీ జెండానే అని, బీఆర్ఎస్ ఓటమితో తెలంగాణ సమాజం ఎంతో నష్టపోయిందని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో అత్తాపూర్ డివిజన్ కాంగ్రెస్ నేతలు చేరికల సందర్భంగా మాట్లాడారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలవడం, తిరిగి కేసీఆర్‌ను ముఖ్యమంత్రి చేసుకోవడం తెలంగాణ సమాజానికి చారిత్రక అవసరం అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మోసపూరిత హామీలకు కొంత మంది టెంప్ట్ అయి అవకాశమిస్తే మనం తినే గిన్నెలో మట్టిపోసుకున్నట్లు అయిందన్నారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని, మంచి చేస్తే ఎవరైనా అభినందిస్తారన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆనవాళ్లు తొలగిస్తామని సీఎం రేవంత్ రెడ్డి అనడం అనాగరిక చర్య అని, గతంలో వైఎస్సార్, చంద్రబాబు మంచి పనులు చేశారని, వారిని గుర్తుచేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

# తెలంగాణకు దశ, దిశ..గులాబీ జెండానే : కేటీఆర్

హైదరాబాద్,

తెలంగాణకు దశ, దిశ గులాబీ జెండానే అని, బీఆర్ఎస్ ఓటమితో తెలంగాణ సమాజం ఎంతో నష్టపోయిందని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో అత్తాపూర్ డివిజన్ కాంగ్రెస్ నేతలు చేరకల సందర్భంగా మాట్లాడారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలవడం, తిరిగి కేసీఆర్‌ను ముఖ్యమంత్రి చేసుకోవడం తెలంగాణ సమాజానికి చారిత్రక అవసరం అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మోసపూరిత హామీలకు కొంత మంది టెంప్ట్ అయి అవకాశమిస్తే మనం తినే గిన్నెలో మట్టిపోసుకున్నట్లు అయిందన్నారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని, మంచి చేస్తే ఎవరైనా అభినందిస్తారన్నారు.

### కేసీఆర్ ఆనవాళ్లు తొలగిస్తామనడం అనాగరికం

బీఆర్ఎస్ అధినేత, ప్రతిపక్షనేత కేసీఆర్ ఆనవాళ్లు తొలగిస్తామని సీఎం రేవంత్ రెడ్డి అనడం అనాగరిక చర్య అని, గతంలో వైఎస్సార్, చంద్రబాబు మంచి పనులు చేశారని, వారిని గుర్తుచేసుకోవాల్సిన అవసరం ఉందని కేటీఆర్ అన్నారు. గతంలో వారు చేసిన మంచి పనులుంటే కేసీఆర్ కొనసాగించారని, రేవంత్ రెడ్డి ప్రభుత్వం కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తానంటున్నారని మండిపడ్డారు. కానీ ఆనావాళ్లు తొలగిస్తామని అనడం అనాగరిక చర్య అన్నారు. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ 500 రోజులు అయినా ఒక్క పథకం కూడా పూర్తి స్థాయిలో అమలు చేయలేకపోయిందని విమర్శించారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోలేక కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం అయిందన్నారు. ఓఆర్ఆర్ లోపల.. ఆ రెండు పార్టీలను నమ్మలేదుకాంగ్రెస్, బీజేపీ పార్టీలు ఎన్ని కథలు చెప్పినా ఔటర్ రింగ్ రోడ్డు లోపలి ప్రజలు వారి మాటలను నమ్మలేదని కేటీఆర్ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓఆర్ఆర్‌లో కాంగ్రెస్ కు ఒక్క సీటు రాలేదని గోషామహల్‌లో మన అభ్యర్థి ఆగమాగం చేయడంతోనే అక్కడ బీజేపీ గెలిచిందన్నారు. తెలంగాణకు బీజేపీ, కాంగ్రెస్ రెండూ శత్రువులేనన్నారు. గులాబీ జెండానే తెలంగాణకు గుండె ధైర్యం అన్నారు. చేవెళ్ల, రాజేంద్రనగర్‌లో తప్పకుండా ఉప ఎన్నికలు వస్తాయని అక్కడ కాంగ్రెస్‌కు దిమ్మతిరేగేలా పార్టీ గెలవాలన్నారు. పదకొండేళ్లుగా హిందూ, ముస్లిలను మతం పేరుతో విభజించడం తప్ప ప్రధాని మోదీ చేసిందేమి లేదన్నారు. తెలంగాణకు మోదీ చేసిందేమిటి?మోదీ ప్రభుత్వం తెలంగాణ సమాజానికి చేసిందేమిటి అని కేటీఆర్ ప్రశ్నించారు. మోదీ వచ్చాక తెలంగాణకు ఒక్క మెడికల్ కాలేజీ ఇవ్వలేదన్నారు. ఒక్క ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వలేదన్నారు. మోదీ, రేవంత్ నెగిటివ్ పాలిటిక్స్ తప్ప చేసిన అభివృద్ధి ఏమీ లేదన్నారు. కాంగ్రెస్ ముఖ్యనేతలు రాహుల్, సోనియా గాంధీపై నేషనల్ హెరాల్డ్ కేసులు పెడితే ఇప్పటి వరకు రేవంత్ రెడ్డి మాట్లాడలేదని, ఇది రాబోయే రోజుల్లో బీజేపీ, కాంగ్రెస్ ఒకరినొకరు కాపాడుకునేందుకు సంకేతమా అని ప్రశ్నించారు. కేసీఆర్ హయాంలో దాదాగిరీ లేదు..కేసీఆర్ హయాంలోని పదేళ్లలో ఒక్క ప్లాట్, వెంచర్, బిల్డింగ్ వద్దకు వెళ్లి దాదాగిరీ చేసే దమ్మున్నోడు లేదని, కానీ కాంగ్రెస్ హాయంలో ఎవరికివారే దోచుకున్నంత దోచుకుంటున్నారని కేటీఆర్ ఆరోపించారు. ఈ ప్రభుత్వానికి అన్ని నెగిటివ్ పనులే తప్ప పాజిటివ్ పనులు లేవన్నారు. ఆరు గ్యారెంటీలు అమలు చేసేందుకు డబ్బులు లేవని చెబుతున్న ప్రభుత్వం మూసీకి మాత్రం లక్షన్నర కోట్లా అని ప్రశ్నించారు. మూసీతో మురిసే రైతులు ఎంతమంది? దాంతో వచ్చే ఆయకట్టు ఎంతా అని ప్రశ్నించారు. మూసీ ప్రక్షాళన వద్దనడం లేదని, సంక్షేమ పథకాలు నిధులు లేకుండా మూసీకి సోకులు ఎందుకు అని ప్రశ్నించారు. ఇందిరమ్మ ఇండ్లకు రెండు బడ్జెట్ లలో నిధులు ఇచ్చారు కానీ ఇప్పటి వరకు ఒక్క ఇటుక పెట్టలేదన్నారు. దేశ జనాభాలో మూడు శాతం కంటే తక్కువ ఉన్న తెలంగాణ రాష్ట్రం కేంద్రం ఇచ్చే 30ఉత్తమ పంచాయతీ అవార్డులు గెలుచుకుందన్నారు. కేసీఆర్ అభివృద్ధి, సంక్షేమాన్ని రెండింటిని సమానంగా తీసుకువెళ్లారని గుర్తు చేశారు.

# అమరవీరుల స్ఫూర్తితో ఆదివాసుల అభివృద్ధి

ఆదిలాబాద్,

జల్, జంగల్, జమీన్ నినాదంతో తమ ప్రభుత్వం ఆదివాసుల అభివృద్ధికి పాటుపడుతుందని, పోలీస్ కాల్పుల్లో మృతి చెందిన కుటుంబాలను ఆదుకునే బాధ్యత తమపై ఉందని పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ ( సీతక్క) అన్నారు. 44 ఏళ్ల కిందట ఇంద్రవెల్లి కాల్పుల్లో మృతి చెందిన గిరిజనులను స్మరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తొలిసారిగా ఆదివారం సంస్మరణ సభ నిర్వహించింది. ఈ సందర్భంగా అమరవీరుల స్తూపం వద్ద మంత్రి సీతక్క ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాల్పుల్లో మృతి చెందిన 15 కుటుంబాలకు రూ. 10 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందించారు. ట్రైకార్ పథకం కింద ట్రాక్టర్లు వ్యవసాయ పనిముట్లు స్వయం ఉపాధి యూనిట్లను మంజూరు చేశారు.

### పోడు భూములకు పట్టాలు కల్పిస్తాం.. సీతక్క

భూమి కోసం భుక్తి కోసం పోరాడిన ఆదివాసులకు హక్కులతో పాటు వారి ఆశయాల సాధన కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి సీతక్క అన్నారు. సంస్మరణ సభలో ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంద్రవెల్లి నుండే సమర శంఖం పూరించి అధికారంలోకి రావడం జరిగింది అన్నారు. పోలీసుల కాల్పుల్లో మృతి చెందిన కుటుంబాలను ఆదుకోవడంతోపాటు మారుమూల గిరి గ్రామాల్లో అభివృద్ధి సంక్షేమానికి పెద్దపీట వేస్తామన్నారు. ఇంద్రవెల్లి సంస్కరణ సభకు గతంలో పాలకులు నిషేధజ్ఞలు విధించి కనీసం నివాళులు అర్పించకుండా అడ్డుకున్నారని అన్నారు. పలు గ్రామాలకు రోడ్ల విషయంలో కేంద్రంతో మాట్లాడి అనుమతులు సాధిస్తామని అన్నారు. గిరిజనుల బతుకులు మార్చేది ఎప్పుడు..?అడవులను నమ్ముకొని జీవిస్తున్న ఆదివాసుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని గిరిజన సంఘాల నేతలు అన్నారు. గిరిజన అమరవీరుల ఆశయాలు సాధించాలంటే కుటుంబానికి 5 ఎకరాల భూమి, ప్రభుత్వ ఉద్యోగం, సాగు చేస్తున్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పాలకులు మారిన తమ బతుకులు మారడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అడవుల నుండి ఆదివాసులను వెలగొట్టేందుకు పాలక ప్రభుత్వాలు కుట్ర పన్ను తున్నాయని ఆరోపించారు. కనీసం చేనులో బోర్ వెయ్యాలన్న అటవీ అధికారులు అనుమతి ఇవ్వడం లేదని, రోడ్ల సౌకర్యం లేక అనేక అవస్థలు పడుతున్నామని నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ గోడెం నగేష్, ఎమ్మెల్యేలు వెడమ బొజ్జు, ప్రేమ్ సాగర్ రావు, ఎమ్మెల్సీ దండెవిటల్, మాజీ కేంద్రమంత్రి వేణుగోపాల చారి, గిరిజన కార్పొరేషన్ చైర్మన్ తిరుపతి, మాజీ ఎంపీ సోయంబాపు రావ్, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు,ఆదివాసీ సంఘాల నేతలు జగ్గారావు, దుర్గ మేడి , కనకతు కారం, బొంత ఆశా రెడ్డి, ప్రభాకర్, ఐటీడీఏ పీఓ కుష్బూ గుప్తా, ఎస్పీ అఖిల్ మహాజన్, ఏఎస్పీ కాజల్ పాల్గొన్నారు.

# నేషనల్ హెరాల్డ్ కేసు కాంగ్రెస్‌ను భయపెట్టడానికే

**బక్సర్, ఏప్రిల్ 20:** కాంగ్రెస్ పార్టీని భయపెట్టేందుకే కేంద్రంలోని మోదీ ప్రభుత్వం నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా, రాహుల్ పేర్లను చేర్చిందని ఏఐసీసీ చీఫ్ ఖర్గే ఆరోపించారు. బిహార్‌లోని బక్సర్ జిల్లాలో జరిగిన బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తూ తాము ఎవ్వరికీ భయపడబోమన్నారు. ఈ కేసులో ఇప్పటికే కేంద్ర ప్రభుత్వ ఏజెన్సీలు సోదాలు చేపట్టాయని, వారికి ఏమీ దొరకలేదని చెప్పారు. బిహార్‌లో అధికారం కోసం సీఎం నితీశ్ పార్టీలు మారుతుంటారని ఖర్గే ఎద్దేవా చేశారు. ప్రధాని మోదీ బిహార్‌కు ఇస్తామన్న 1.25 లక్షల కోట్ల ప్యాకేజీ సంగతి ఏమైందని ఖర్గే ప్రశ్నించారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయేను ఓడించాలని ఆయన ఓటర్లకు పిలుపునిచ్చారు. మరోవైపు నేషనల్ హెరాల్డ్ కేసులో బీజేపీ అబద్ధాలను వెల్లడించేందుకు ఈ నెల 21 నుంచి 24 వరకు 57 నగరాల్లో కాంగ్రెస్ నేతలు ప్రెస్ కాన్ఫరెన్సులు నిర్వహిస్తారని ఆ పార్టీ అధికార ప్రతినిధి పవన్ ఖేరా తెలిపారు.

# ధాన్యం కొనుగోళ్లలో జాప్యం..!

మొదటిపేజీ తరువాయి

పలు సంస్థలతో మాట్లాడుకొని సరఫరా చేసేలా అంతర్గతంగా ఒప్పందం చేసుకున్నట్టు విశ్వసనీయ సమాచారం. ఇందుకోసం టెండర్ల ప్రక్రియను కావాలనే వాయి దా వేసినట్టు తెలిసింది.

### నెల రోజులు 5 లక్షల టన్నులు

ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వ నిర్లక్ష్యానికి ఇప్పటివరకు కొనుగోలు చేసిన ధాన్యమే ఉదాహరణగా నిలుస్తున్నది. మార్చి 20 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించినట్టు పౌరసరఫరాల సంస్థ ప్రకటించింది. ఇప్పటివరకు 5.77 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్టు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడించారు. నెల రోజుల్లో ధాన్యం కొనుగోళ్లు కనీసం ఆరు లక్షల టన్నులు కూడా దాటకపోవడం గమనార్హం. ఒకవైపు రైతులు కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తరలిస్తున్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం పోసి రోజుల తరబడిగా వారు ఎదురుచూస్తున్నారు. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 7,337 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేసినట్టు రాష్ట్ర ప్రభుత్వం చెప్తున్నప్పటికీ, అవి కేవలం పేపర్లకే పరిమితమవుతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. కొనుగోలు కేంద్రాల్లో వేయింగ్ మిషన్లు, తేమ మిషన్లు, ప్యాడీ క్లీనర్లు, గన్నీ సంచులను అందుబాటులో ఉంచలేదని తెలిసింది. 7,337 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ప్రభుత్వం ఇప్పటివరకు కొనుగోలు చేసింది 5.77 లక్షల టన్నులు. ఈ లెక్కన ఒక్కో కొనుగోలు కేంద్రంలో సరాసరిగా 78 టన్నులు మాత్రమే కొనుగోలు చేసినట్టు లెక్క!

# ఈశ్వర్ జీవితం ఆదర్శనీయం

### పట్టుదలకు మారు పేరు కొప్పుల
### నమ్మిన సిద్ధాంతం కోసం పాటుపడ్డ గొప్ప వ్యక్తి
### 'ఒక ప్రస్థానం' పుస్తకావిష్కరణలో మాజీ మంత్రి హరీశ్‌రావు

హైదరాబాద్

రాజకీయాల్లోకి రావాలనుకుంటున్న నేటి తరానికి కొప్పుల ఈశ్వర్ జీ వితం ఆదర్శమని, ఆయన నిరంతరం తాను నమ్ముకున్న సిద్ధాంతం కోసం పాటుపడిన గొ ప్ప వ్యక్తి అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు కొనియాడారు. మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ 67వ జన్మదినాన్ని పురస్కరించుకొని ఆయన రాజకీయ జీవితంపై రచయిత నూతి మల్లన్న రాసిన 'ఒక ప్రస్థానం' పుస్తకాన్ని ఆదివారం నెక్లెస్‌రోడ్డులోని జలవిహార్‌లో ఆవిష్కరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన హరీశ్‌రావు మాట్లాడుతూ.. 2001నుంచి కొప్పుల ఈశ్వర్‌తో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. 'ఈశ్వర్‌తో నాకు 24 ఏండ్ల అనుబంధం ఉన్నది. ఈ పుస్తకం చదివితే వారిలో ఉన్న ఇంకో కో ణం కనపడింది. ఈశ్వర్‌లో మేము ఎప్పు డూ కోపం, అసహనం చూడలేదు. చాలా కూల్‌గా, ప్రేమగా, ఆప్యాయంగా ఉంటారు. ఈ పుస్తకం చదివిన తరువాత ఆయనలో గొప్ప పోరాటయోధుడు కనిపించారు. ఈయనేనా అప్పట్లో కార్మికుల కోసం జావీదులు, జాఫర్ల మీద పోరాటం చేసింది అని అనిపించింది. మేమంతా కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ఉద్యమంలో పనిచేశాం. కానీ, కార్మికోద్యమం, విప్లవోద్యమం, తెలంగాణ ఉద్యమం వంటి మూడు ఉద్యమాల్లో పనిచేసిన ఘనత కొప్పుల ఈశ్వర్‌ది. ఈ మూడు ఉద్యమాల్లోనూ జైలుకి వెళ్లిన వ్యక్తి ఆయన..కూలి పని నుంచి క్యాబినెట్ మంత్రి వరకు ఈశ్వర్ ప్రస్థానాన్ని అద్భుతంగా వివరించిన పుస్తక రచయిత మల్లన్నకి హృదయపూర్వక శుభాకాంక్షలు' అని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఈశ్వర్ సతీమణి స్నేహలతగానే తనకు తెలుసునని, కానీ ఈ పుస్తకం ద్వారా ఆమె అసలు పేరు కోకిల అని తెలిసిందని చెప్పారు. ఆమె వల్లనే ఈశ్వర్ జీవితం మారిందని పేర్కొన్నారు. కమ్యూనిస్టు ఉద్యమాల్లో పాల్గొన్నా కూడా నవరాత్రుల్లో దేవీ దీక్ష తీసుకునేంత భక్తి ఈశ్వర్‌లో ఉన్నదని వివరించారు. బీఆర్ఎస్ తరఫున కేసీఆర్ నాయకత్వంలో వరుసగా ఆరుసార్లు ఓటమి ఎరుగని నాయకుడిగా అద్భుత విజయాలు సాధించారని గుర్తచేశారు.

# సుప్రీంపై.. నో కామెంట్స్

### ఎలాంటి వ్యాఖ్యలూ చేయొద్దన్న నడ్డా

- సుప్రీంకోర్టుపై కొనసాగుతున్న బీజేపీ ఎంపీల దాడి
- అత్యున్నత న్యాయస్థానంపై నిషికాంత్ దూబే, దినేశ్ శర్మ విమర్శలు
- అవి వారి వ్యక్తిగత వ్యాఖ్యలు, పార్టీకి సంబంధం లేదన్న జేపీ నడ్డా
- న్యాయ వ్యవస్థను అగౌరవపర చొద్దని పార్టీ ఎంపీలకు పిలుపు

**న్యూఢిల్లీ,** : సుప్రీంకోర్టుపై బీజేపీ నేతల మాటల దాడి కొనసాగుతోంది. ఆ పార్టీ ఎంపీలు నిషికాంత్ దూబే, దినేశ్ శర్మ చేసిన సంచలన వ్యాఖ్యలపై బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఆదివారం స్పందించారు. అవి వారి వ్యక్తిగత అభిప్రాయాలని, పార్టీకి ఏమాత్రం సంబంధం లేదని స్పష్టం చేశారు. ''న్యాయ వ్యవస్థ, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై నిషికాంత్ దూబే, దినేశ్ శర్మ చేసిన వ్యాఖ్యలతో పార్టీకి ఎలాంటి సంబంధం లేదు. అవి వారి వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే. వాటిని సమర్థించడం కానీ, అంగీకరించడం కానీ చేయబోం. వారి వ్యాఖ్యలను పార్టీ పూర్తిగా ఖండిస్తోంది'' అని నడ్డా ఎక్స్ ద్వారా స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఎవరూ ఇలాంటి వ్యాఖ్యలు చేయవద్దని పార్టీ నేతలను ఆదేశించినట్టు తెలిపారు. న్యాయ వ్యవస్థను బీజేపీ గౌరవిస్తుందని నడ్డా పునరుద్ఘాటించారు. భారత ప్రజాస్వామ్య నిర్మాణంలో అది అంతర్గత భాగమన్నారు. భారత రాజ్యంగాన్ని కాపాడటంలో అవి బలమైన పునాదులని వివరించారు.

# కొత్త డీజీపీ ఎవరు?

### నేడు కేంద్రానికి ప్రతిపాదనలు
### జాబితాలో సీవీ ఆనంద్, సౌమ్యామిశ్రా, రవిగుప్తా,శివధర్‌రెడ్డి, శిఖా పేర్లు?

హైదరాబాద్,

రాష్ట్ర నూతన డీజీపీ నియామకానికి సంబంధించి ప్రభుత్వం కసరత్తు మొదలుపెట్టింది. కొత్త డీజీపీ పోస్టు కోసం ఐదుగురి పేర్లతో ప్రతిపాదనను సోమవారం కేంద్రానికి పంపనున్నది. ఈ మేరకు ప్రభుత్వం సీనియార్టీ జాబితాను రూపొందించినట్టు తెలిసింది. కేంద్రప్రభుత్వం ఈ నెల తొలి వారంలోనే నూతన డీజీపీ నియామకంపై రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాసింది. ఐదుగురి పేర్లతో ప్రతిపాదనలు పంపించాలని, ఆ జాబితాలో నుంచి ముగ్గురి పేర్లను సూచిస్తామని పేర్కొన్న విషయం విదితమే. దీంతో కేంద్రంలోని డీవోపీటీ ఆదేశాల మేరకు ఐదుగురి పేర్లతో ప్రతిపాదిత జాబితాను సిద్ధం చేసినట్టు సమాచారం. కాగా, నిబంధనల మేరకు డీజీపీ ర్యాంకు ఉండి, రెండేండ్ల పదవీకాలం ఉన్నవారికి డీజీపీ పోస్టు కోసం ప్రాధాన్యం ఇవ్వాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో సీనియార్టీలో తొలి వరుసలో ఉన్న సీవీ ఆనంద్, రవిగుప్తా, సౌమ్యామిశ్రా, శివధర్‌రెడ్డి, శిఖాగోయల్ పేర్లతో రాష్ట్ర ప్రభుత్వం జాబితా రూపొందించినట్టు తెలిసింది.

కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి, జితేందర్ కూడా సీనియర్లుగా ఉన్నప్పటికీ వీరు మరో ఆరు నెలల్లో ఉద్యోగ విరమణ చేయనున్నారు. దీంతో వారి పేర్లను పరిగణనలోకి తీసుకోలేదని తెలిసింది. అయితే, రవిగుప్తా కూడా ఈ ఏడాది ఆఖరులో ఉద్యోగ విరమణ చేయనున్నారు. అయినప్పటికీ ఆయన పేరును జాబితాలో చేర్చినట్టు తెలుస్తున్నది. ఈసారి ఆనంద్, శివధర్‌రెడ్డి, సౌమ్యామిశ్రాల్లో ఒకరికి డీజీపీ పదవి దక్కడం ఖాయమని పోలీసు వర్గాలు చెప్తున్నాయి. అన్ని సమీకరణాలు కుదిరితే రాష్ట్రంలో తొలి మహిళా డీజీపీగా సౌమ్యామిశ్రాకు అవకాశం లభించినా ఆశ్చర్యపోవాల్సిన పనిలేదని అంటున్నాయి. అయితే, రాజకీయ, సంస్థాగత సమీకరణాల ప్రకారం చూస్తే సీవీ ఆనంద్, శివధర్‌రెడ్డిల్లో ఒకరికి డీజీపీ పదవి లభించే అవకాశం ఉన్నట్టు తెలుస్తున్నది. సోమవారం జాబితాను ఫైనల్ చేసి కేంద్రానికి పంపిస్తే నెలాఖరు లేదా వచ్చే నెల తొలివారంలోనే కొత్త డీజీపీ కొలువుదీరే అవకాశం ఉన్నది.

### నెలాఖరులో సీఎస్, పీసీసీఎఫ్‌లు కూడా

%ఈ నెలాఖరుతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి పదవీ విరమణ చేయనున్నారు. అదే సమయంలో అటవీ శాఖ పీసీసీఎఫ్ డోబ్రియల్ కూడా పదవీ విరమణ చేయనున్నారు. ఈ నేపథ్యంలో మే ఒకటో తేదీ నాటికి సీఎస్, పీసీసీఎఫ్‌లుగా కొత్తవారు నియామకయ్యే అవకాశం ఉంది. ఒకవేళ నూతన డీజీపీ నియామకం విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒక నిర్ణయం తీసుకుంటే మే నెలలో రాష్ట్రంలోని మూడు కీలకమైన పోస్టుల్లో ముగ్గురు అధికారులు కొత్తవారే కొలువుదీరనున్నారు.

# ఆర్టీసీలో త్వరలోనే 3038 ఉద్యోగాలకు నోటిఫికేషన్ !

హైదరాబాద్,

తెలంగాణలోని నిరుద్యోగులకు రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ శుభవార్త అందించారు. టీజీఎస్ఆర్టీసీలో ఖాళీలను త్వరలో భర్తీ చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆర్టీసీలో 3038 ఉద్యోగాల భర్తీకి ఇప్పటికే ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని త్వరలోనే నోటిఫికేషన్ వేసి సాధ్యమైనంత త్వరలోనే ఉద్యోగాల భర్తీ ప్రక్రియ పూర్తి చేస్తామని వెల్లడించారు. వీటిలో 2 వేల డ్రైవర్ పోస్టులు, 743 శ్రామిక్ ఉద్యోగాలతోపాటు పలు పోస్టులు ఉంటాయని వెల్లడించారు.

### మొత్తం 3038 ఉద్యోగాల్లో..

డ్రైవర్ -2000
శ్రామిక్ -743
డిప్యూటీ సూపరిండెంట్ (ట్రాఫిక్) - 84
డిప్యూటీ సూపరిండెంట్ (మెకానికల్) - 114
డిపో మేనేజర్/ అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ %- 25
అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీర్ - 18
అసిస్టెంట్ ఇంజనీర్ (సివిల్) - 23
సెక్షన్ ఆఫీసర్ ( సివిల్) -11
అకౌంట్ ఆఫీసర్స్ - 6
మెడికల్ ఆఫీసర్స్ జనరల్ - 7
మెడికల్ ఆఫీసర్స్ స్పెషలిస్ట్ - 7

ఇప్పటికే ప్రజా పాలన ప్రభుత్వం లో నిరుద్యోగులకు పెద్ద పీఠ వేస్తూ దాదాపు 60 వేలకు పైగా ఉద్యోగాలను భర్తీ చేసిందన్నారు. ఇప్పుడు మరోసారి భారీస్థాయిలో ఉద్యోగాల నోటిఫికేషన్లు క్యాలండర్ ప్రకారం విడుదల చేయనుందని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకొని బాగా ప్రిపేర్ కావాలని సూచించారు. ఆర్టీసీలో సుదీర్ఘ కాలం తర్వాత ఉద్యోగాల భర్తీ జరుగుతుండడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకి మంత్రి పొన్నం ప్రభాకర్ ధన్యవాదాలు తెలిపారు.

# సీఎంకు రేవంత్‌కు రైతు గోడు పట్టదా?

పెద్దపల్లి,

రాష్ట్రంలో రైతులంతా అల్లాడుతుంటే సీఎం రేవంత్ రెడ్డి జపాన్ పర్యటన పేరుతో విదేశాలకు వెళ్లడమేంటని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రశ్నించారు. ఆదివారం పెద్దపల్లిలోని ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ అకాల వర్షాలు కారణంగా నష్టపోయినరైతులను ఆదుకోవాలని మంత్రులకైనా ఆదేశాలివ్వాలని సూచించారు. వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా దారుస్సలాంలో జరిగిన బహిరంగ సభ ముమ్మాటికీ కాంగ్రెస్ స్పాన్సర్డ్ కార్యక్రమమేనన్నారు. వక్ఫ్ ఆస్తులను దోచుకున్న బడా చోర్లంతా కలిసి మీటింగ్లో పాల్గొని బీజేపీపై విషం చిమ్ముతున్నారని, మజ్లిస్ నేతలు విష సర్పాల కంటే డేంజర్ అన్నారు. ముస్లిం ఓట్లను దండుకుని ముస్లింలను ఆదుకోకుండా వక్ఫ్ ఆస్తులను దోచుకుతింటున్నారని మండిపడుతున్నారు. అది కాంగ్రెస్ సౌజన్యంతో జరిగిన సమావేశందారుస్సలాంలో శనివారం మజ్లిస్ ఏర్పాటు చేసిన బహిరంగ సభ ముమ్మాటికీ కాంగ్రెస్ పార్టీ సౌజన్యంతోనే జరిగిందని, వాటికి నిధులు సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం సమకూర్చిందని బండి అన్నారు. అంబేద్కర్ పెట్టిన భిక్షవల్లే ప్రధాని కాగలిగానని నిండు పార్లమెంట్ లో ప్రకటించిన మహానేత నరేంద్రమోదీ అని, ఆయన ఆలోచనలను, ఆశయాలను సాధించేందుకు మోడీ నిరంతరం కృషి చేస్తున్న నాయకుడన్నారు. ఏటా లక్షా 25 వేల మంది దళితులను పారిశ్రామికవేత్తలుగా మారుస్తున్న నేత అన్నారు. అంబేద్కర్ స్ఫూర్తితో దళిత, బడుగు, బలహీనవర్గాలకు రాజ్యాధికారాన్ని అందించిన గొప్ప పార్టీ బీజేపీ అని, అంబేద్కర్ పేరును ఉచ్ఛరించే అర్హత కూడా ఒవైసీకి లేదన్నారు. పది లక్షల కోట్ల వక్ఫ్ ఆస్తులను కొల్లగొట్టారు!దేశంలో ఎనిమిది లక్షల ఎకరాలకు పైగా వక్ఫ్ ఆస్తులున్నాయని, వీటి విలువ 10 లక్షల కోట్ల రూపాయలకు పైమాటే అని, వీటిని సగానికిపైగా వక్ఫ్ బోర్డు ముసుగులో కొల్లగొట్టారని సంజయ్‌కుమార్ ఆరోపించారు. ఒక్క తమిళనాడులోనే రూ.2 వేల కోట్ల విలువైన వక్ఫ్ ఆస్తులను ఆక్రమించుకున్నారన్నారు. తెలంగాణలో 77 వేల ఎకరాల వక్ఫ్ లాండ్స్ ఉంటే అందులో 80 శాతం భూములు ఈ దొంగలే స్వాధీనం చేసుకున్నారన్నారు. ఒవైసీ కుటుంబంతోపాటు మజ్లిస్ నాయకులు, సోకాల్డ్ వక్ఫ్ బోర్డు సభ్యులంతా వక్ఫ్ ఆస్తులను దోచుకుని ఆసుపత్రులు, విద్యా సంస్థలు, వ్యాపార సంస్థలు నిర్మించి కోట్ల రూపాయల వ్యాపారం చేస్తోంది నిజం కాదా అని ప్రశ్నించారు. ఈ 77వేల ఎకరాల్లో ఒక్క గజం అయినా పేద ముస్లింలకు ఇవ్వలేదని, వక్ఫ్ ఆస్తులపై వచ్చే ఆదాయంలో ఒక్క రూపాయి అయినా పేద ముస్లింలకు ఖర్చు చేయడం లేదన్నారు. ఐదు లక్షల కోట్ల రూపాయల విలువైన వక్ఫ్ ఆస్తుల్లో పేద ముస్లింలకు కేటాయించిందెంత అని, ఆ ఆస్తులపై వచ్చే ఆదాయంలో వాళ్ల కోసం ఖర్చు చేసిందెంత లెక్కలు చెప్పాలని నిలదీశారు. హైడ్రాను ఏర్పాటు చేసిన రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి వక్ఫ్ ఆస్తులపై విచారణ జరిపించే దమ్ముందా అని ప్రశ్నించారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీ వెంకటేష్ నేత, మాజీ ఎమ్మెల్యేలు గుజ్జుల రామకృష్ణారెడ్డి, రామచంద్రారెడ్డి, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవరెడ్డి తో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్..



ఖమ్మం ఏప్రిల్ 20 ప్రజావేదిక బ్యూరో

ఎదులాపురం మున్సిపాలిటీ,వరంగల్ క్రాస్ రోడ్ కు చెందిన పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు ప్రద్యుమ్న చారి %ఽ% పుష్ప దంపతుల కుమారుడు శ్రవణ్ కుమార్ %ఽ% సాయి పరిమళ వివాహ వేడుక కార్యక్రమం గొల్లచర్ల క్రాస్ రోడ్ లోనీ శ్రీ సాయి గార్డెన్స్ నందు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.వారితో పాటు ఆశీర్వదించిన వారిలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు బాణాల.లక్ష్మణ్,ఖమ్మం జిల్లా మహిళా కాంగ్రెస్ నాయకురాలు రాయల.కృష్ణవేణి, ఎదులాపురం పురపాలక కాంగ్రెస్ నాయకులు కళ్లెం శేష్ రెడ్డి,సురేందర్ రెడ్డి,సతీష్,సత్తార్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## అపరమేధావి డా. గుగ్గిళ్ల దివ్యమూర్తికి పద్మశాలి కుల ప్రముఖులచే వేములవాడలో ఘనంగా సన్మానం.

సిరిసిల్ల ఏప్రిల్ 20 ప్రజావేదిక బ్యూరో



ఖమ్మంజిల్లా నేలకొండపల్లి మండలం కొత్తకొత్తూరు గ్రామానికి చెందిన అపర మేధావి డాక్టర్ గుగ్గిళ్ళ దివ్యమూర్తికి రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడకు చెందిన పద్మశాలి కుల ప్రముఖులు ఘనంగా సన్మానించారు .డాక్టర్ గుగ్గిళ్ళ దివ్యమూర్తి ప్రతిభను గమనించి అతనికి సన్మానం చేసినట్లు పద్మశాలి కుల ప్రముఖులు తెలియజేశారు.ఈ సన్మానం జరగడం తనకు సంతోషంగా ఉందని డాక్టర్ దివ్యమూర్తి తెలియజేశారు. ఇప్పటివరకు తనకు 100చోట్ల సన్మానం జరిగిందని డాక్టర్ దివ్యమూర్తి తెలియజేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో రవితేజ, విజయ్ నేత, బూర సదానందం టీచర్, వోద్నల సదానందం, నక్క శ్రీనివాస్, వెల్దండి సదానందం, కొక్కుల ప్రసాద్, కోడం గణేష్, డాక్టర్ గుగ్గిళ్ళ దివ్యమూర్తి అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ఏర్పాటు

అనంతగిరి ఏప్రిల్ 20
ప్రజా వేదిక ప్రతినిధి




మండలం వ్యాప్తంగా ఎండలు మండిపోతున్నాయి ఉదయం 10 గంటలకే సూర్యుడు భగభగ మంటూ ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావాలంటే జంకుతున్నారు. వివిధ పనులపై బయటకు వచ్చిన వారు తాపంతో అల్లాడిపోతున్నారు. ఇలాంటి వారికి దాహార్తి తీర్చేందుకు అనంతగిరి మండల కేంద్రంలో బస్టాండు చౌరస్తాలో గ్రామపంచాయతీ అధికారులు చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఏర్పాటుచేసిన చలివేంద్రం ప్రజల దాహార్తిని పూర్తిగా తీర్చలేక పోతున్నాయి. అధికారులు పర్యవేక్షణ లేకపోవడంతో కేంద్రం వద్ద సిబ్బంది కనిపించడం లేదు కొద్ది రోజులకే కుండలు జాడ లేకుండా పోయాయి. అనంతగిరి మండలంలో వివిధ గ్రామాల్లో చలివేంద్రాలు ఈ వేసవిలో ఏర్పాటు చేయాల్సి ఉండగా ఆ ఊసే లేకుండా పోయింది. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన చలివేంద్రంలో కుండలు ఉన్న నీటిని సరఫరా సక్రమంగా చేయకపోవడంతో అవి నిరుపయోగంగా మారాయి. అధికారులు పక్కాగా పర్యవేక్షణ చేపట్టి అనంతగిరి మండలంలో వివిధ గ్రామాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేసి వేసవిలో దాహార్తిని తీర్చాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## పాండవులచెలక లో చోరీ.. నగదు, సామగ్రి అపహరణ.

నేలకొండపల్లి ఏప్రిల్ 20 ప్రజావేదిక ప్రతినిధి



నేలకొండపల్లి మండలం చెన్నారంలో దొంగతనం జరిగింది. గ్రామానికి చెందిన కందగట్ల కృష్ణ మూడు రోజుల క్రితం జగ్గయ్యపేట వెళ్లాడు. గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి వెనక తలుపు పైకి లేపి ఇంట్లోకి ప్రవేశించి బీరువా, లాకర్లు పగుల కొట్టి డ్వాక్రా పొదుగు కట్టుట కోసం బీరువాలో దాచుకున్న. రూ.3 వేల నగదు దొంగలించి, ఇంట్లో వస్తువులను చిందర వందర చేసినట్లు బాధితుడు కృష్ణ తెలిపాడు. ఆదివారం ఇంటికి వచ్చిన బాధితుడు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయగా, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని విచారణ ప్రారంభించారు. ఇదిలా ఉండగా గత వారం రోజుల క్రితం బోనేపల్లి వేణు, ఇంటి తాళం పగలగొట్టి. ఇంట్లోకి ప్రవేశిస్తుండగా పక్కన జనం అలికిడి విని పారిపోయిన దొంగలు..

## బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకలకు దిశా నిర్దేశం.

అనంతగిరి మండల పార్టీ అధ్యక్షులు- నల్లా భూపాల్ రెడ్డి.
అనంతగిరి ఏప్రిల్ 20 ప్రజావేదిక ప్రతినిధి



బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకల్లో భాగంగా మాజీ కోదాడ మాజీ శాసనసభ వర్యులు శ్రీ బొల్లం మల్లయ్య యాదవ్ గారి ఆదేశానుసారం ఆదివారం అనంతగిరి మండల కేంద్రంలోని టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పి వీరయ్య ఇంటి వద్ద మండల పార్టీ అధ్యక్షులు నల్లా భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మండల పార్టీ నాయకులు, గ్రామశాఖ అధ్యక్షులు, ముఖ్య నాయకులతో సన్నాహాక సమావేశం నిర్వహించడం జరిగింది సమావేశంలో రజతోత్సవ వేడుకలకు హాజరయే ప్రతి ఒక్కరికి అసౌకర్యం ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు సమకూర్చుకొని ఏప్రిల్ 27 ఉదయాన్నే ప్రతి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ స్తూపాలా వద్ద పార్టీ జెండా ఆవిష్కరించుకొని మండల కేంద్రం నుండి బస్సుల ద్వారా చలో వరంగల్ రజతోత్సవ వేడుకలకు హాజరయి సభను విజయవంతం చేయవలసిందిగా సూచించారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు అఫ్జల్ సీనియర్ నాయకులు పి వీరయ్య ఐయితనబోయిన వెంకటేశ్వర్లు బెల్లంకొండ ఏడుకొండలు చిత్తలూరి సుధాకర్ మోజెస్ వెంకటప్పయ్య చార్లెస్ నాగేశ్వర్ రావు భూక్యా బోస్ మాజీ సర్పంచ్ లు గ్రామశాఖ అధ్యక్షులు పాల్గొన్నారు

## అసత్యం పై సత్యం, చీకటి పై వెలుగు విజయమే ఈస్టర్

### బేతేలు చర్చిపాస్టర్ నందిగామ అమృత రెడ్డి పిండిప్రోలు సిఎస్ఐ పాస్టర్ వేముల ప్రకాష్ రావు

తిరుమలాయపాలెం, ఏప్రిల్ 20 , (ప్రజా వేదిక న్యూస్ )



అసత్యం పై సత్యం, చీకటిపై వెలుగు విజయమే ఈస్టర్ అని బేతేలు ప్రార్థన మందిరం చర్చి పోస్టర్ నందిగామ అమృత రెడ్డి

సి ఎస్ ఐ చర్చి పాస్టర్ వేముల ప్రకాష్ రావు అన్నారు ఆదివారం తెల్లవారుజామున తిరుమలాయపాలెం మండల పరిధిలోని పిండిప్రోలు, సుబ్లేడు, మాది రిపురం, బీరోలు, కాకరవాయి, ఏలూవారి గూడెం, గోపాలపురం, మేడిదపల్లి, పలు గ్రామాల్లో, సిఎస్ఐ, ఆర్ సి ఎం, మేడగది, బేతేలు ప్రార్థన మందిరాలలో ఘనంగా ఈస్టర్ వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని ఏలువారిగూడెం బేతేలు చర్చి పాస్టర్ నందిగామ అమృత రెడ్డి పిండిప్రోలు సి ఎస్ ఐ పరిశుద్ధ సిలువ దేవాలయంలో చర్చి పాస్టర్ వేముల ప్రకాష్ రావు లు మాట్లాడుతూ యేసుక్రీస్తు సమస్త మానవాళి పాప విముక్తులను చేయడం కోసం గుడ్ ఫ్రైడే రోజున మరణించి మూడవ రోజైన ఆదివారం రోజున మరణాన్ని గెలిచి తిరిగి లేచిన రోజే ఈస్టర్ పర్వదినం అని మానవాళి కోసం తన ప్రాణం పెట్టి సమాధి గెలిచి తిరిగి లేచిన ఏకైక దేవుడు యేసుక్రీస్తు ప్రభువు మాత్రమేనని హింస, ద్వేషాలు మరణాన్ని మాత్రమే ఇస్తాయి, ప్రేమ, క్షమాపణలు జీవితానికి నూతనత్వాన్ని ఇస్తాయి. ఇది నిరూపించడానికే సమాధి నుండి సజీవుడై తిరిగి లేచిన క్రీస్తును ప్రజలందరూ ఆదర్శంగా తీసుకొని ప్రేమ, క్షమ, సమానత్వం అనే క్రీస్తు బోధలను అనుసరించాలని, యేసుక్రీస్తు బోధనలు ద్వేషాలు, విద్వేషాలు లేని ప్రేమ, శాంతి, సమానత్వం గల సమాజ నిర్మాణం కోసం ఉపయోగపడతాయని అన్నారు ఈ కార్యక్రమంలో ఎలువారిగూడెం బేతేలు చర్చి పాస్టర్ అమృత రెడ్డి సిస్టర్ ఉమా గ్రేస్ ఆ మూతిరెడ్డి యోనా రెడ్డి నిఖిల్ డేవిడ్ రాజు స్టీఫెన్ షద్రక్ పిండిప్రోలు పాస్టర్ వేముల ప్రకాష్ రావు సిస్టర్ లతా సీఎస్ఐ రిటైర్డ్ చర్చి పాస్టర్ కామల్ల యోహాన్ తిరుమలాయపాలెం సి ఎస్ ఐ చర్చి పాస్టర్ మెరుగు జార్జి సీఎస్ఐ బీరోలు పాస్టర్ బి సామేలు సుబ్లేడ్ పాస్టర్ దత్తం రాజేష్ మేడిపల్లి పాస్టర్ జి రమేష్ కాకరకాయ పాస్టర్ ప్రవీణ్ మాదిరిపురం పాస్టర్ పరిమళ రావు చౌటుపల్లి చర్చి పాస్టర్ గిద్యోని మేడగది ప్రార్థన మందిరం చర్చి పాస్టర్ జాన్ మత్తయి పాస్టర్ పప్పుల యోహాన్ పాస్టర్ టెంకటి ప్రకాశం పిడతల సామేలు సిఎస్ఐ సంఘ పెద్దలు సిఎస్ఐ సంఘ పెద్దలు పప్పుల దానియేలు గోపూజి చిరంజీవి, పప్పుల మాణిక్యరావు తిరుమలాయపాలెం ఫాస్ట్రేట్ సెక్రెటరీ పదముత్తుం కిరణ్ కుమార్, ట్రెజరర్ కొప్పుల రాజేష్, జమ్మి జైపాల్, మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్, కోట దాన్, ఉబ్బన సుందర్, చిన్ని, ఉండేటి ధర్మరాజు, ఆనందరావు, పూజ సురేష్, అధిక సంఖ్యలో మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులు మందలించారని.. యువకుడు ఆత్మహత్య.


నేలకొండపల్లి ఏప్రిల్ 20 ప్రజావేదిక ప్రతినిధి :



ఖరీదైన మొబైల్ కొన్నందుకు తల్లిదండ్రులు మందలించారని...ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలం లో చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని శంకరగిరితండా కు చెందిన ధారవత్ రాజు (24) గత రెండు రోజుల క్రితం ఖరీదైన మొబైల్ ను కొనుగోలు చేశాడు. కాగా ప్రస్తుతం ఉన్న పరిస్థితుల దృష్ట్యా అంత ఖరీదు పెట్టి ఎందుకు కొనుగోలు చేశావని..పైగా ఏ పని చేయటం లేదని.. తల్లిదండ్రులు మందలించారు. దీంతో మనస్థాపం చెంది పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నకు పాల్పడ్డాడు గమనించిన కుటుంబ సభ్యులు ఖమ్మం హాస్పిటల్ చేర్పించారు. చికిత్స పొందుతూమృతి చెందాడు. మృతుడు తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహం ను స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ పోస్టుమార్టమ్ నిర్వహించారు.

## ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యాక్షుడు గాసత్యనారాయణ

నేలకొండపల్లి ఏప్రిల్ 20 ప్రజావేదిక ప్రతినిధి



జిల్లా ఫోటో అండ్ వీడియో గ్రాపర్స్ అసోసియేషన్ ఉపాధ్యాక్షుడుగా నేలకొండపల్లి కి చెందిన జెర్రిపోతుల సత్యనారాయణ మరోమారు నియమించారు. ఈ మేరకు ఆదివారం జిల్లా అధ్యక్షుడు మారగాని వెంకట్ చేతుల మీదుగా నియామకపు పత్రాలను అందించారు. 2025 నుంచి 2028 వరకు ఈ పదవిలో కొనసాగుతారని ఉత్తర్వలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడారు...తన పై నమ్మకంతో రెండో సారి బాధ్యతలు అప్పగించినందుకు జిల్లా కమిటి కి కృతజ్ఞతలు తెలిపారు. సమస్యల పై తన వంతు గా శక్తి వంచన లేకుండా. కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు నాగరాజు, ప్రధాన కార్యదర్శి కనకరావు, కమటం రఘు, నేలకొండపల్లి మండల కార్యదర్శి కొమ్మూరి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతి చట్టం పై ప్రతీ ఒక్కరికి అవగాహాన కల్పించాలి.

నేలకొండపల్లి ఏప్రిల్ 20 ప్రజావేదిక ప్రతినిధి



భూ భారతి చట్టం పై ప్రతీ ఒక్కరికి అవగాహాన కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) పి.శ్రీనివాసరెడ్డి సూచించారు. మండలం లోని రాయగూడెం, బోదులబండ గ్రామాలలో ఆదివారం రెవిన్యూ గ్రామ సభలను నిర్వహించారు. గ్రామ సభలను జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజేశ్వరి లు తనిఖీ చేశారు. రిజిష్టర్ నమోదు ను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. రైతుల వద్ద కు వెళ్లి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఏ సమస్యల పై దరఖాస్తులు వస్తున్నాయి అని ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు..భూ భారతి చట్టం పై క్షేత్ర స్థాయిలో ప్రతీ ఒక్కరికి అవగాహాన కలిగి ఉండాలని అన్నారు. రైతులకు తమ భూముల విషయంలో ఉన్న ఆ భద్రతా భావాన్ని తావు నీయకుండా జవాబుదారుతనాన్ని పెంచేందుకు భూ భారతి చట్టం ను చేపట్టం జరిగిందని అన్నారు. రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేలా భూ భారతి చట్టం ఉందని అన్నారు. గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ వి.వెంకటేశ్వర్లు, తన్జల్ హుస్సేన్. డిప్యూటీ తహాశీల్దార్ ఇమ్రాన్, మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ లు ఆలస్యం మధుసూధన్రావు, అల్లం రవి, గ్రామ పెద్దలు బోయిన వేణు, సూరేపల్లి రామారావు, తీగ రమణయ్య, పతానాపు నాగయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఖుష్బూ ట్విట్టర్ అకౌంట్ హ్యాక్

సీనియర్ నటి ఖుష్బూ ట్విట్టర్ అకౌంట్ హ్యాక్ అయ్యింది. ఈ విషయాని ఇన్‌స్టాలో ద్యార వెల్లడించింది. హ్యాకర్లు తనకు వాట్సాప్ ద్వారా మెసేజ్ పంపించారని కూడా తెలుపుతూ.. ఇందుకు సంబంధించి స్క్రీన్ షాట్స్ కూడా షేర్ చేసింది ఖుష్బూ. 'హ్యాకింగ్‌కు గురి కావడంతో నా అకౌంట్‌లోకి లాగిన్ కాలేక పోతున్న, నా ఐడీ, పాస్‌వర్డ్ నిరుపయోగంగా మారాయి. గత 9 గంటలుగా నా అకౌంట్‌లో ఒక్క పోస్టు కూడా పెట్టలేదు. ఈ సమస్యను పరిష్కరించడానికి అన్ని విధాలుగా ప్రయత్నం చేస్తున్నారు. దయచేసి అభిమానులు కొంచెం వేచి చూడాలని విజ్ఞప్తి. నా ట్విట్టర్ పేజీలో ఏ పోస్టులు కనిపించిన వెంటనే నాకు తెలియజేయండి' అంటూ హ్యాకర్లు నుంచి వచ్చిన వాట్సాప్ మేసేజీల స్క్రీన్ షాట్స్‌ను ఖుష్బూ శనివారం సాయంత్రం నెట్టింట పంచుకుంది. యూకేలో హ్యాకర్స్ చాలా మంది తయారవుతున్నారు. దయచేసి ఈ ఘటనపై వెంటనే చర్యలు తీసుకోవాలంటూ తమిళనాడు సైబర్ క్రైమ్ పోలీసులను కోరింది ఖుష్బూ.



## గోల్డ్ కలర్ శారీలో

# టిల్లు బ్యూటీ

డీజే టిల్లు మూవీతో కుర్రకారు మనసు దోచుకుంది నేహా శెట్టి.. ఆ తర్వాత సీక్వెల్ మూవీలో కూడా నటించింది. తన అందంతో నటనతో వరుస అవకాశాలను అందుకుంటుంది. ఈ మధ్య ఆమె నటించిన సినిమాలు అంతగా గుర్తింపును ఇవ్వలేదు. సినిమాల సంగతి పక్కన పెడితే ఈమె అందాలతో కుర్రకారును ఆకట్టుకొనే ప్రయత్నం చేస్తున్నారు. లేటెస్ట్ ఫొటోలతో ఫ్యాన్ ఫాలోయింగ్ ను పెంచుకోనే ప్రయత్నం చేస్తుంది.. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే ఈ బ్యూటీ హాట్ అందాలతో ఫోటో షూట్ చేస్తుంది. వరుస ఫోటోలను పోస్ట్ చేస్తుంది. హాట్ లుక్ తో పాటుగా ట్రెండింగ్ లుక్ లో దర్శనం ఇస్తూ వస్తుంది. తాజాగా కిల్లింగ్ లుక్ లో మత్తు చల్లే ఫొటోలతో కుర్రాళ్లకు మతి పోగొడుతుంది. ట్రెడిషినల్ టచ్ ఇచ్చింది.. గోల్డ్ కలర్ శారీలో కుందనపు బొమ్మలాగా అందంగా ఉంది. సింపుల్ లుక్ లో పెళ్లి కూతురులాగా ఉంది. ప్రస్తుతం ఆ ఫోటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి..



మిస్ వరల్డ్ బ్యూటీ మానుషికి ఇండస్ట్రీలో హిట్ సినిమా పలకరించలేదు. వరుస సినిమాలు చేస్తున్నా కూడా స్టార్ ఇమేజ్ అందుకోలేకుంది.. బాలీవుడ్ లో సామ్రాట్ పృథ్వీరాజ్ మూవీతో వెండితెరకు పరిచయమయ్యారు. ఆ మూవీ తర్వాత తెలుగులో కూడా సినిమాలు చేసింది. విక్కీ కౌశల్ జోడీగా ద గ్రేట్

# దేవకన్యలా మానుషి

ఇండియన్ ఫ్యామిలీ సినిమాలో నటించినప్పటికీ ఈ మూవీ సైతం ఫ్లాప్ అయింది. తెలుగులో వరుణ్ తేజ్ సరసన ఆపరేషన్ వాలెంటైన్ సినిమాలో నటించింది. మూవీ పర్వాలేదనిపించింది. కానీ ఈమెకు వర్కౌట్ కాలేదు. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే ఈమె తాజాగా లెహంగాలో చాలా అందంగా ముస్తాబైంది.. ప్రస్తుతం ఆ ఫోటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి.. ఈమె ఫోటోలను చూసిన ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు.

# ధనుష్ కుబేర నుంచి ఫస్ట్ సింగిల్




తమిళ నటుడు ధనుష్ కథానాయకుడిగా రూపొందుతోన్న తాజా చిత్రం 'కుబేర'. ఆనంద్, గోదావరి, హ్యాపీడేస్, ఫిదా, వంటి క్లాసిక్ సినిమాలు తీసిన శేఖర్ కమ్ముల ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు. రష్మిక మందన్న కథానాయికగా నటిస్తుండగా.. టాలీవుడ్ అగ్ర నటుడు అక్కినేని నాగార్జున కీలక పాత్రలో ఈ సినిమాలో నటిస్తున్నాడు. ఈ సినిమాను జూన్ 20న విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సందర్భంగా ప్రమోషన్స్ స్టార్ట్ చేసింది చిత్రయూనిట్. ఇప్పటికే మూవీ నుంచి వరుస అప్‌డేట్ లను పంచుకున్న చిత్రబృందం తాజాగా ఫస్ట్ సింగిల్‌ను పంచుకుంది. ఈ మూవీ నుంచి ఫస్ట్ సింగిల్ 'పోయి రా మావా' అంటూ సాగే ఈ పాటను ధనుష్ పాడగా.. భాస్కర్ భట్ల లిరిక్స్ రాశారు. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందించారు. ప్రస్తుతం వైరలవుతున్న ఈ పాటను మీరు కూడా చూసేయండి. ముంబై బ్యాక్‌డ్రాప్‌లో ఈ సినిమా రాబోతుంది. ధనుష్ ఇందులో బిచ్చగాడి పాత్రల్లో కనిపించనుండగా.. నాగార్జున బిజినెస్ టైకున్ పాత్రలో మెరవబోతున్నాడు. ఏషియన్ సినిమాస్ అధినేత సునీల్ నారంగ్, పుస్కుర్ రామ్మోహన్‌రావుతో కలిసి ఈ సినిమాను సంయుక్తంగా నిర్మిస్తున్నాడు.



# ఈ ఫీలింగ్ సో బ్యూటిఫుల్

"ప్రార్థన.. ప్రతి రూపాయి కౌంటింగ్ ఇక్కడ"అనే డైలాగ్ తో వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ సినిమాతో తెలుగు ప్రేక్షకులకు మరింత దగ్గరయ్యింది ప్రముఖ హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్ ఈ సినిమాలో తన అద్భుతమైన నటనతో అందరినీ ఆకట్టుకున్న ఈమె.. టాలీవుడ్లో స్టార్ హీరోలు అందరి సరసన నటించి మెప్పించింది. కెరియర్ పీక్స్ లో ఉండగానే బాలీవుడ్ కి వెళ్లిపోయి అక్కడే అవకాశాలు అందుకుంటున్న రకుల్.. ప్రముఖ నటుడు జాకీ భగ్నానీ తో ఏడడుగులు వేసిన విషయం తెలిసిందే. తాజాగా బ్లూ కలర్ ట్రెండీ అవుట్ ఫిట్ ధరించి, ఆ ఫోటోల కింద ఫీలింగ్ బ్యూటిఫుల్ అంటూ క్యాప్షన్ జోడించింది ఇకపోతే మాతృత్వాన్ని పొందడానికి తాను చాలా ఎక్సైటింగ్ గా ఎదురు చూస్తోందేమో.. అందుకే ఇలాంటి కామెంట్ పెట్టిందని నెటిజెన్స్ కామెంట్లు చేయగా.. మరికొంతమంది ఎందుకు ఇంత గొప్ప విషయాన్ని దాస్తోంది అంటూ కూడా కామెంట్లు చేస్తున్నారు.

## హిస్టారికల్ మూవీ

# వీరచంద్రహాస

కన్నడ బిజీయెస్ట్ మ్యూజిక్ డైరెక్టర్ ఎవరంటే ఠక్కున గుర్తొచ్చే పేరు రవి బస్రూర్. రవి బస్రూర్ అంటే చాలా మందికి కేజీఎఫ్, సలార్ మ్యూజిక్ డైరెక్టర్‌గా మాత్రమే తెలుసు. కానీ ఆయనలో ఓ ఇన్నర్ టాలెంట్ ఉంది. అదే ఫిల్మ్ మేకింగ్. దర్శకుడిగా ఇప్పటి వరకు ఐదు సినిమాలను తెరకెక్కించిన రవి బస్రూర్ టూ ఇయర్స్ గ్యాప్ తీసుకుని మరోసారి మెగా ఫోన్ పట్టాడు. తన డ్రీమ్ ప్రాజెక్ట్ సినిమాను డైరెక్ట్ చేసాడు. ఇప్పటి వరకు గార్గర్ మండల, బిలిందర్, కటక, గిర్మిత్, కాదల్ సినిమాలకు దర్శకత్వం వహించాడు. ఇప్పుడు తన 12 ఏళ్ల కలను నిజం చేసుకున్నాడు. కర్ణాటకలో అత్యంత ప్రతిష్టాత్మక హిస్టారికల్ డ్రామా 'వీర చంద్రహాస' సినిమాను డైరెక్ట్ చేసాడు. కుంతల రాజ్యానికి చెందిన కథను సిల్వర్ స్క్రీన్‌కు పరిచయం చేసాడు. కన్నడ స్టార్ హీరో శివరాజ్ కుమార్ ముఖ్యపాత్రలో తెరకెక్కించిన వీర చంద్రహాస ఏప్రిల్ 18న విడుదల కాగా అద్భుతమైన రెస్పాన్స్ తెచ్చుకుంది. ఇది అత్యున్నత స్థాయి మేకింగ్‌తో కూడిన దృశ్య కావ్యమని, కన్నడ సినిమాకు గర్వకారణమైన సినిమా వంటిదని ప్రేక్షకులు ఈ సినిమాను కీర్తిస్తున్నారు. యక్షగాన ఆధారంగా నిజమైన యక్షగాన కళాకారుల గురించి తెలియజేసిన సినిమా అని నెటిజన్స్ ప్రశంసిస్తున్నారు. కన్నడ బడా నిర్మాణ సంస్థ హోంబేలె ఫిల్మ్స్ ఈ సినిమాను భారీ బడ్జెట్ పై నిర్మించింది. ఓ వైపు కంపోజర్‌గా మరో వైపు డైరెక్టర్‌గా బిజీగా ఉన్న రవి బస్రూర్ ఫిల్మ్ మేకర్‌గా వీర చంద్రహాస తో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్నాడు అనే చెప్పాలి.

